# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల మీద ఉండాలని కోరుకున్నాను:రఘురామ కృష్ణంరాజు


కడప | సంపుటి:01 | సంచిక:87 | శనివారం | ఫిబ్రవరి 15, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana


# గబ్బు..గబ్బు..





# అది ప్రెస్ క్లబ్ నా..
# ప్రెస్ గబ్బునా...?

-ఇప్పుడు అందరూ ఉన్నారు...అన్యాయాలు చూడలేకున్నారు..
-ముఖ్యమంత్రి గారు మీ ఉదాసీనత ఇక వద్దు...
-ముష్టి పనులు చేసే వారిని మన్నించద్దు..
-ఇంకెన్నాళ్లీ దాపరికం..
-ఇంకెంత కాలం ఈ అరాచకం..
-ఇంకా పొరుగు రాష్ట్రాల పెత్తనమేనా..
-ఆంధ్రుల ఆత్మాభిమానం చచ్చి పోయిందా..
-యూనియన్ ముసుగులో ఇన్ని ఘోరాలా..
-మీరేమి జర్నలిస్టులు రా అయ్యా..
-ఛీ.. ఛీ.. ఏమిటీ ఈ దారిద్ర్యం..
-సిగ్గుపడాలా..చేతకాని వారిలా చావ చచ్చి పోవాలా..

(రామ మోహన్ రెడ్డి, సంపాదకులు)

-యూనియన్ పేరుతో దోచుకోవడమేమిటీ..
-ఇదే నిజమైతే నిస్సిగ్గుగా నిలదీయాల్సిందే..
-ఇలాంటి వారితో జర్నలిజం బ్రతికేది
-కోట్ల బకాయిలున్నా బుకాయిస్తుంటే..
-ఓ వైపు లోకాయుక్తా బిల్డింగ్ నిర్మాణం పై లొల్లి జరుగుతుంటే..
-అక్రమాలు జరిగాయని జగ్గయ్యపేట కోర్టు కెక్కితే..
-కేసు కట్టి విచారణకు సిద్ధమైతే..
-ఈ కలాన్ని ఎందుకింత కళంకితం చేస్తున్నారో ..
-సభ్యత్వంలో కించత్వం ఉందా..
-అనాధిగా అలవాటు పడి అడ్డు అదూపూ లేకుండానే..
-అప్పుడంటే కొందరే ఉన్నారు...కుమ్మే శారు..


2


## బేరసారాల్లో నాకంటే మోడీయే బెస్ట్ : ట్రంప్


## బ్రిక్స్‌దేశాలకు ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్ : బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్‌కు దూరం కావాలని ప్రయత్నిస్తే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ కావడానికి కొన్ని గంటలు ముందే ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. బ్రిక్స్ దేశాలపై ట్రంప్ విధానం గురించి ఓ విలేకరి ప్రశ్నించగా ఆయన ఈ విధంగా బదులిచ్చారు. డాలర్ ఆధిపత్యాన్ని తగ్గిం చడానికి ఉమ్మడి కరెన్సీని తీసుకురాడానికి బ్రిక్స్ దేశా లు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు.


మిగతా 2లో


## స్వచ్ఛాంధ్ర మిషన్ లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

-పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, పని ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి
-స్వచ్ఛాంధ్ర అనేది ఒక వ్యక్తికో, ఒక సంస్థకో చెందిన కార్యక్రమం కాదు
-పిసిబి గాలి నాణ్యతను పరిశీలించాలి... నెట్ జీరో కార్యక్రమాలు అమలు చేయాలి
-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష
-14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు... మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా... చివరి స్థానంలో అల్లూరి జిల్లా




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది.

ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.


మిగతా 2లో




## రాజ్యాంగానికి తూట్లు

### వల్లభనేని వంశీ అరెస్ట్ పై తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి స్థానం లేకుండా పోయిందని విమర్శించారు.

తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టు లతో అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని జగన్ సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. "మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వ్యవహారంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వాళ్లు ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసు పెట్టించారంటూ ఓ దళిత యువకుడు సాక్షాత్తు జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ కుట్రను బట్టబయలు చేశాడు. దాంతో తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటికి వస్తున్నాయని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేసేందుకు చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి బెదిరించడం కరెక్టేనా? ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టిలో ఉంది. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది.


మిగతా 2లో


## ఆదాయ.. ఉపాధి వనరుగా పర్యాటకం



-సెమీ అర్బన్, రూరల్ జోన్లలో పర్యాటకానికి ప్రోత్సాహకాలు
-అటవీ, ఐటీ, టీజీఐఐసీ, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి
-పర్యాటక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్:
రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు మనకు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం.. వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదన్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. పర్యాటక శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకాలు కల్పించాలని సీఎం తెలిపారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలని, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సీఎం సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని... ఆ దిశగా దృష్టిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.


మిగతా 2లో


## చట్ట రీతిపై శాసనవ్యవస్థను కోర్టులు ఆదేశించజాలవు



న్యూఢిల్లీ : ఒక నిర్దిష్ట రీతిలో చట్టం చేయవలసిందిగా శాసనవ్యవస్థను న్యాయస్థానాలు ఆదేశించజాలవని సుప్రీం కోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఢిల్లీ హైకోర్టు నిరుడు ఫిబ్రవరిలో జారీ చేసిన ఒక ఉత్తర్వుకు వ్యతిరేకంగా దాఖలైన ఒక పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులు బి ఆర్ గవాయ్, అగస్టీ న్ జార్జి మాసీహ్‌తో కూడిన ధర్మాసనం ఆ వ్యాఖ్య చేసింది. ఈ అంశంపై ఒక పిల్‌పై ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వు జారీ చేసింది. సుప్రీం కోర్టు బెంచ్ పిటిషన్ విచారణకు నిరాకరిస్తూ, 'ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న తరువాత పార్లమెంట్ కొత్త చట్టంతో వచ్చింది. రిట్ న్యాయ పరిశీలనలో హైకోర్టులు గాని, సుప్రీం కోర్టు గాని ఒక నిర్దిష్ట పద్ధతిలో ఒక చట్టం చేయవలసిందిగా శాసనవ్యవస్థను ఆదేశించజాలవు' అని వ్యాఖ్యానించింది.ఫిర్యాదీకి లేదా బాధితునికి ఉచితంగా చార్జిషీట్ ప్రతిని అందజేయాలని జిల్లా కోర్టులను లేదా పోలీసులను ఆదేశించవలసిందిగా పిల్ కోరింది.


మిగతా 2లో

ప్రజాభూమి

## క్రీడా మైదానం మంజూరు చేయాలని వినతి

ప్రజాభూమి పలాస:
వజ్ర కొత్తూరు మండలంలో గల కొమరంతాడ. తామడపేట. గ్రామాలకు తేడా మైదానాలు మంజూరు చేయాలంటూ శుక్రవారం పలాస ఎమ్మెల్యే శిరీష కు దరఖాస్తు చేశారు శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సంతోష్ పాండా ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన యువకులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు



# గబ్బు...గబ్బు... అది ప్రెస్ క్లబ్ నా..ప్రెస్ గబ్బునా...?

(రామ మోహన్ రెడ్డి,సంపాదకులు)

"నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోని
మారదు లోకం మారదు కాలం
గాలి వాటు గమనానికి కాలి బాట దేనికి
గొర్రెదాటు మందకి మీ జ్ఞానబోధ దేనికి
యే చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠం
యే క్షణాన మార్చుకుంది జిత్తుల మార్గం
రామబాణ మార్పిందా రావణ కాష్ఠం
కృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రం
నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
పాత రాతి గుహలు పాల రాతి గృహాలయినా
అడవి నీతి మారిందా ఎన్ని యుగాలయినా
వేట అదే వేటు అదే నాటి కథే
అంతానట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతా
బలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుండా
శతాబ్ధాలు చదవలేదా ఈ అరణ్యకాండ
నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోని
మారదు లోకం మారదు కాలం"

అని నాడు గాయం సినిమా ద్వారా సమాజ పోకడలపై వెలుగెత్తి చాటిన సిరివెన్నెల సీతారామ శాస్త్రి చెప్పిన విదంగా నేడు కూడా అలాంటి పరిస్థితి దాపురించడం సిగ్గుచేటు. ప్రెస్ క్లబ్ అనేది వార్తలను సేకరించి వాటిని ప్రజలకు అందించే వారికి వృత్తిపరంగా నిమగ్నమైన పాత్రికేయులు,పత్రికల పనిచేసేవారికోసం ఏర్పాటు చేయబడ్డది.అంటే పాత్రికేయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికి సభ్యత్వం కలిగి అక్కడ సభ్యులు గా చెలామణి అవుతూ ఎవరి కార్యక్రమాలు వారు చేసుకుంటూ సమాజ హితం కోసం పనిచేసే ఇదిలో ఒక భాగంగా చెబుతారు.

కానీ ఇది ఫలానా వారికే మాకు ఇష్టమొచ్చినట్లు ఉంటాము ..మాకు అనుకూలం గా ఉన్నవారికే అంటే కుదరదు.ఎందుకంటే ప్రెస్ క్లబ్ అనేసి ఏ ఒక్కరి జాగీరు కాదు.ప్రజాస్వామ్యములో ప్రతి వ్యవస్థ కు ఒక పద్ధతి ఎలా ఉంటుందో అదే పద్దతి ఇక్కడ కూడా ఉంటుంది.ప్రపంచంలో ఉన్న అందరి లోపాలు ఎత్తి చూపి ఆదర్శ పురుషుల లాగా ఉన్న మనము మనలో ఉన్న లోపాలను కూడా సవరించు కుని ముందుకు వెళ్లాలన్నది సహజ న్యాయం.

అయితే ఈ సహజ న్యాయం అన్నది వారి వారి సహచరులకు మాత్రమే అంటూ ఇతరులకు అన్యాయం గురిచేసే స్థాయికి దిగజారి పోయి ఈ ప్రెస్ క్లబ్ లను గబ్బుపట్టించి గోడ మీద కూర్చుని గావుకేకలు వేస్తుంటే ఏమిటీ గబ్బు .గబ్బు ..ఇది ప్రెస్ క్లబ్ నా...ఫ్రెష్ గబ్బు నా అని గాఢంగా ఆలోచన చేస్తున్నారు. మరి ఆ గబ్బు పడుతున్న ప్రెస్ క్లబ్ లు అందరివా లేక కొందరివా అంటే అదేమిటి అందరిదీ అని అబద్ధపు కూతలు కుస్తూ కావాల్సిన వారిని కొందరినే చేర్చుకుని కోట్ల రూపాయల బకాయిలు కట్టకుండా ఉంటున్నారు.అందరిదీ అంటే సభ్యత్వం ఎందుకివ్వడం లేదంటే కుంటి సాకులు చెబుతూ కాలాన్ని వెళ్లబుచ్చుతూ కాలక్షేపం చేస్తున్నారు.అంతకు మించి కేసుల వరకు వెళ్లి విచారణ జరిపించాలని కోర్టుల కెక్కుతుంటే కలానికి ఏమీ పోయే కాలం దాపురించిందని చింతన చేస్తున్నారు సీనియర్ జర్నలిస్టులు.

ఒక నాడు జర్నలిజం లో విలువలతో కూడిన జర్నలిస్టులు వ్రేళ్ళమీద లెక్కపెట్టుకునే వారు.ఈనాడు జర్నలిజం ఒక వ్యాపారమై సందు ఒకరు తయారై సరుకు లేక సత్తాలేక చతికిల బడుతూ ఉన్నారు.

ఆనాడు ఉన్న కొందరు అప్పటి ఏలుబడి రాజ్యం లో బాగానే ఏలుబడి సాగించారు.అన్ని చక్కదిద్దుకుని అందలమెక్కి ఆటలాడుతున్నారు అయితే కాలం మారినా నాటి పరిస్థితి నేడు లేదని తెలిసిన కోట్లు రూపాయల బకాయిలు ఉన్నాయని తెలిసి తమకంటే గొప్పవారు ఇకలేరనే భ్రమల్లో బ్రతుకు పాత్రికేయుల పరువు బజారుకీడుస్తున్నారు. పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పిఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించి ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరిన పాత్రికేయుడు నార్ల.

నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టినట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది.ఇక్కడ నిజము చెప్ప బోయిన నిజాలు రాయబోయిన బజారుకీడుస్తున్నారు ఇక్కడి బడుద్దాయిలు. ప్రధానంగా విజయవాడ నుండి మొదలై రాష్ట్ర వ్యాప్తంగా ఈ గబ్బు మొదలైనది.అనాధిగా ఆగడాలు సాగించిన అస్మదీయ వర్గానికి అంతుపట్టని అవినీతి మరక అంటు కోవడం ఎక్కడలేని అహంకారం అవగించడముతో ఆయా ప్రాంతాల పాత్రికేయులు అలుపెరగని పోరాటానికి సిద్ధమవుతున్నారు. అయితే అందరి బొక్కలు వెతికి కథలు కథలుగా రాసేవారి అసలైన కథ ఏమిటంటే ఈ అస్మదీయ సామ్రాజ్యాన్ని పాలించే ది అవతలి రాష్ట్రం వారే.అక్కడే గుర్తింపు ఉంది తప్ప అసలైన స్థానములో లేదు. తాము అస్మదీయులం తాము తలుచుకుంటే అంతా తలకిందులు చేస్తామని అనుకుంటూనే ఇవతలి రాష్ట్రంలో ఏమాత్రం గుర్తింపు లేని వారు అనేక రకాల కుయుక్తులు చేస్తున్నారు.

వీరిని కాదని ఏ యూనియన్ బలోపేతం కాకుడదని చేసే కుట్రలు అన్ని ఇన్ని కావు.అసలు వీరి జమానాలో ఉన్న సభ్యుల జాబితా చూస్తే సంభ్రమాచార్యానికి గురికావాల్సిందే.కార్మిక చట్టాల ప్రకారం సభ్యులు ఎవరన్నది కూడా పట్టక పత్రికా సంపాదకులను కూడా సభ్యులుగా చేర్చుకుని పబ్బం గడుపుకుంటూ ఉంటే ఇక ఈ ప్రెస్ క్లబ్ లు గబ్బు పట్టక ఇంకేమి అవుతాయో అన్నది అర్థం కాని ప్రశ్న.అందరి నీతి గురించి మాట్లాడే మనమే గురివింద సామేత మరిచినట్లు ఉండటం ఎంత వరకు సమంజసమో ఈ అస్మదీయులకే అవగతం అవ్వాలి మరి.

ఇప్పటికె ప్రెస్ క్లబ్ నిర్మాణం పై లోకాయుక్తలో లొల్లి జరుగుతుండగా నేడు జగ్గయ్యపేటలో కోర్టు ఆదేశాలతో యూనియన్ నాయకుల పై కేసులు కూడా నమోదు కావడం చూస్తే నవ్వులపాలవుతోంది ఫోర్త్ ఎస్టేట్.ఏకంగా బిల్డింగ్ నిర్మాణం అక్రమమంటూ లోకాయుక్తాలో లొల్లి జరుగుతుంటే సిల్లీగా చూస్తున్న సమాజంలో హోదా ఉందని హుందాతనం మరిచి ప్రవర్తిస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదాసీనత వైఖరి వల్ల వీరి మాయలు ఇంకా మభ్యపెడుతున్నాయంటే ఇంకేంత మందిని ముంచుతారో ఈ ముఖ్య నాయకులు.

# స్వచ్ఛాంధ్ర మిషన్ లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

మొదటిపేజీ తరువాయి

జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశించే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు... బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని... పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు.

పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు.

జిల్లాలకు ర్యాంకులు

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ది శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రెస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టాణాభివృద్ది శాఖ పరిధిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విట్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యునిటీ సోక్ పిట్స్ కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10 పాయింట్లు, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రెస్ పై ర్యాంకులు ఇచ్చారు.

మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా :

మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127 పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వ స్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి.

118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.

# ఆదాయ.. ఉపాధి వనరుగా పర్యాటకం

మొదటిపేజీ తరువాయి

భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు, జైన ఆలయాలు ఇలా ప్రతి ఒక్క పర్యాటక ప్రదేశంలో వసతులు మెరుగుపర్చడంతో పాటు సరైన ప్రచారం కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందని... ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని అధికారులకు సీఎంకు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా భువనగిరి కోట రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకుల్లా వచ్చిపోయేలా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట రీతిపై శాసనవ్యవస్థను కోర్టులు ఆదేశించజాలవు

మొదటిపేజీ తరువాయి

కేంద్రం తరపున హాజరవుతున్న న్యాయవాది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్) 2023లోని సెక్షన్ 230ని ప్రస్తావిస్తూ, ఆ పిటిషన్ నిరర్ధకమని అన్నారు. పోలీస్ నివేదికపై విచారణ ప్రక్రియ ప్రారంభించిన ఏ కేసులోనైనా మేజిస్ట్రేట్ నిందితునికి, బాధితునికి పోలీస్ నివేదిక, ఎఫ్ఐఆర్ సహా డాక్యుమెంట్ల కాపీని ఉచితంగా అందజేయాలని సెక్షన్ 230 నిర్దేశిస్తోందని కేంద్రం న్యాయవాది తెలియజేశారు. ఫిర్యాదీ లేదా బాధితుని వాదన వినే హక్కు, విచారణ ముందు క్రిమినల్ ప్రక్రియలో పాల్గొనే హక్కు గురించి బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 230 పట్టించుకోవడం లేదని పిటిషనర్ న్యాయవాది తెలిపారు.

# బేరసారాల్లో నాకంటే మోడీయే బెస్ట్ : ట్రంప్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని నరేంద్రమోడీ పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. ఆ సమయంలో ఒకరిపై మరొకరికి ఉన్న స్నేహాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది.న దానికి ట్రంప్ సరదాగా సమాధానం ఇచ్చారు.
ట్రంప్, మోడీ .. ఈ ఇద్దరిలో మెరుగ్గా బేరమాడేది ఎవరు ? అని మీడియా ప్రశ్నించింది. " ఆ విషయంలో మోడీనే నాకంటే చాలా మెరుగ్గా బేరసారాలు ఆడగలరు. అందులో ఎలాంటి అనుమానం లేదు. " అని ట్రంప్ బదులిచ్చారు.అలాగే పరస్పర సుంకాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

" సుంకాలు, పన్నులు పరస్పరం ఉంటేనే న్యాయంగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ ,దానిని ముగించుకుని స్వదేశానికి పయనమయ్యారు. వీరి భేటీలో సుంకాలు, వలసలు, ఇరు దేశాల వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తోంది. " చాలా ఏళ్లుగా మోడీ నాకు స్నేహితుడు. మా స్నేహాన్ని రానున్న నాలుగేళ్లు కొనసాగిస్తాం. ప్రపంచంలో ఏ దేశానికి లేనివిధంగా మాకు ఆయిల్, గ్యాస్ వనరులు అందుబాటులో ఉన్నాయి.అవి భారత్‌కు కావాలి. మా ఇద్దరి మధ్య గొప్ప ఐక్యత, స్నేహం ఉన్నాయి. దేశాలుగా భారత్, అమెరికా కలిసి ఉండటం చాలా ముఖ్యం.మేం ఎవర్నీ ఓడించాలనుకోవడం లేదు. మంచి చేయాలని చూస్తున్నాం. అమెరికా ప్రజల కోసం అద్భుతంగా పనిచేశాం. అమెరికాలో గత పాలన మాకు అంతరాయం కలిగించింది" అని ట్రంప్ అన్నారు.

## బ్రిక్స్‌దేశాలకు ట్రంప్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

గత ఏడాది అక్టోబరులో రష్యాలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు ఉమ్మడి కరెన్సీ రూపొందించడంపై దృష్టి సారించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పిలుపునిచ్చారు. అయితే అట్లాంటిక్ కౌన్సిల్‌కు చెందిన జియో ఎకనామిక్స్ సెంటర్ గత సంవత్సరం చేసిన అధ్యయనంలో బ్రిక్స్ దేశాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా డాలర్‌పై ప్రపంచ దేశాలు ఆధారపడటాన్నిపూర్తిగా తగ్గించలేవని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ సభ్యులు డాలర్‌కు బదులు మరో కరెన్సీని తీసుకొస్తే ఆ దేశాలపై 100 శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు చేశారు.


# రాజ్యాంగానికి తూట్లు

మొదటిపేజీ తరువాయి

అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?" అంటూ జగన్ ప్రశ్నించారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపా రు. కల్యాణ మంటపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి, తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం అని జగన్ పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్ల మంది ప్రజలు చూశారు... మరి చర్యలు ఎవరిపై తీసుకోవాలి?" అని ప్రశ్నించారు.

"చంద్రబాబు గారూ... ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు మా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తున్నారు... మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటున్నారు... మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదు" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# ఇక్కడ మౌనం... అక్కడ 'వ్యక్తిగతం'



న్యూఢిల్లీ : వాణిజ్యవేత్త గౌతమ్ అదానీపై అవినీతి ఆరోపణలను ప్రధాని నరేంద్ర మోడీ 'కప్పిపుచ్చుతున్నారు' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఆరోపించారు. దేశంలో ప్రశ్నలు అడిగినప్పుడు ప్రధాని మౌనం పాటిస్తుంటారని, విదేశాల్లో అడిగితే దానిని వ్యక్తిగత వ్యవహారం అని అభివర్ణిస్తుంటారని రాహుల్ 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు. 'దేశంలో మీరు ప్రశ్నలు అడిగితే మౌనమే సమాధానం అవుతుంది, అదే విదేశాల్లో మీరు అడిగితే అది వ్యక్తిగత వ్యవహారం అవుతుంది. తుదకు అమెరికాలో కూడా అదానీజీ అవినీతిని మోడీజీ కప్పిపుచ్చారు' అని రాహుల్ 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో ఆరోపించారు.చర్చల్లో అదానీ అంశం ప్రస్తావనకు వచ్చిందా అని వాషింగ్టన్‌లో సంయుక్త మీడియా గోష్ఠిలో ప్రశ్నించినప్పుడు 'భారత్ ప్రజాస్వామ్య దేశం, మా సంస్కృతి 'వసుధైక కుటుంబం'. మేము సమస్త ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా పరిగణిస్తుంటాం. ప్రతి భారతీయుడు నా మనిషే అని భావిస్తుంటాను' అని ప్రధాని మోడీ సమాధానం ఇచ్చారు. అటువంట వ్యక్తిగత వ్యవహారాలు ఇద్దరు అధినేతల మధ్య చర్చల్లో ప్రస్తావించరు' అని ఆయన చెప్పారు. 'రెండు దేశాల ప్రముఖ నేతలు ఇద్దరు అటువంటి వ్యక్తిగత అంశాలను చర్చించరు' అని మోడీ తెలిపారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా



40 వ డివిజన్ లోని గాంధీ బొమ్మరోడ్ మరియు చర్చి రోడ్ లలో ఉన్న యుజిడి మాన్వల్స్ అన్ని ఓపెన్ చేసి జెట్ ఇంజన్ తో క్లీన్ చేయిస్తున్న 40 వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి కార్యక్రమం లో సూపర్వైజర్ గోపి మరియు విఎంసీ వర్కర్స్ పాల్గొన్నారు

## పార్క్ లో సందర్శకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



పార్క్ కు వచ్చే సందర్శకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కిల్ రోడ్డు, మదర్ తెరెసా జంక్షన్, వెటర్నరీ కాలనీ ప్రాంతాలని పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వెటర్నరీ కాలనీలో ఉన్న పార్కును సందర్శించి, అక్కడ వచ్చిన ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన ప్రతి సమస్యకి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పార్క్ లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంచేందుకు మరమ్మతులన్ని పూర్తి చేసి ప్రజలకు సత్వరంగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. తదుపరి, ఎన్టీఆర్ కమ్యూనిటీ హాల్లో ఉన్న ప్లేగ్రౌండ్ పరిశీలించి, ప్రజలు ఆడుకునేందుకు వీలుగా ప్లే గ్రౌండ్ మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.టిక్కిల్ రోడ్, మదర్ తెరిసా జంక్షన్ ప్రాంతాలన్నీ పర్యటించి పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. డ్రైన్ ల లో పూడికలను ఎప్పటికప్పుడు తీస్తూ, తీసిన పూడికలన్నీ కూడా వెంటనే తీసేస్తూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ వ్యర్ధాలను చూసి ఎప్పటికప్పుడు తరలించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు మీద ఉన్న పాత వాహనాలను పోలీసువారి సమన్వయంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ లలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ:



అన్న క్యాంటీన్ లలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం కొరకు విచ్చేసిన ప్రజలను ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ భవనం మొత్తం పర్యటించి వాడుక నీరు, త్రాగునీరు సక్రమంగా వస్తుందా లేదా అని పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆహారం తీసుకునేందుకు వచ్చే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని. పారిశుధ్య నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరుపుతూ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.

## విద్యార్థులు ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి

### వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకులు

ప్రజభూమి పులివెందుల టౌన్



విద్యార్థిని విద్యార్థులు యువతులు చిన్న చిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా ,మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం చైతన్య జూనియర్ కాలేజీ లో విద్యార్థులకు మనో ధైర్యం నింపడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి రాఘవేందర్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు యువతులు మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి , జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. రోజువారి కార్యక్రమలు, కళాశాలలో పరీక్షలకు సిద్ధం కావడం చదివినది గుర్తు లేకపోవడం ఎవరైనా అవమానకరంగా గేలిచేసిన ఆత్మహత్యమే శరణ్యం అని భావించడం సరికాదని అన్నారు. తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని అన్నారు యోగ, ధ్యానంతో మానసికంగా ఒత్తిళ్లను ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రాను విజయవంతం చేయండి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ప్రభుత్వము ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయమూలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, డ్వాక్రా సిబ్బంది మహిళలు, ఉపాధి సిబ్బంది సంయుక్తంగా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ తడి, పొడి, ప్రమాదకర చెత్త లను వేరు చేయడాన్నీ వివరించి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామంలో ప్లే కార్లు, ఫ్లెక్సీలతో ర్యాలీ, మానవహారం చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రపరచాలని చెప్పారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా తీసుకురావాలని, వర్మీ కంపోస్ట్ తయారీకి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఈఓ రవిశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజీవ్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## పులమతిలో అగ్నికి ఆహుతైన మామిడి చెట్లు.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని పులమతి గ్రామ పొలిమేరలో 8 ఎకరాలలో 500 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయినట్లు నారాయణప్ప, అంజనప్ప, గంగప్ప, నంజుంటప్పలు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎండు గడ్డికి గుర్తుతెలియని వ్యక్తులు అగ్గి పెట్టడంతో ప్రక్కనే ఉన్న మామిడి తోటలో అగ్గి పడి 8 ఎకరాల్లో 500 మామిడి చెట్లు కాలి బూడిద అయ్యాయన్నారు. ఈ ఏడాది మామిడి చెట్లు మంచి పూత మీద ఉన్నాయన్నారు. అంతో ఇంతో పంట పండుతున్న సమయంలో మామిడి చెట్లు అగ్నికి ఆహుతి కావడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు కూడా తెలిపామని పేర్కొన్నారు.

## ప్రత్యేక కార్యాచణతో అభివృద్ధి ప్రణాళికల అమలు..

- ఆకాంక్షిత బ్లాకుల్లో విద్య, వైద్యం, పోషణపై ప్రత్యేక దృష్టి
- వంద శాతం ఫలితాలు సాధించే దిశగా అధికారుల కృషి
- పెనుగంచిప్రోలు క్షేత్రస్థాయిలో కలెక్టర్ డా. లక్ష్మీశ విస్తృత తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి ప్రణాళికలు అమలుచేస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయని.. ఇదే స్ఫూర్తితో సమగ్రాభివృద్ధిలో ఈ రెండు బ్లాక్‌లను ముందంజలో నిలిచేలా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షిత బ్లాక్ అయిన పెనుగంచిప్రోలులో క్షేత్రస్థాయిలో పర్యటించి, వివిధ సూచికల్లో ప్రగతికి అమలుచేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. పోషణకు సంబంధించి క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలు, వాటి అమలుతీరును పరిశీలించడంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించి పూర్వ ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల శారీరక, మానసిక ఆరోగ్య వికాసానికి అందుబాటులో ఉన్న వసతులు, ఇంకా అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వైద్య ఆరోగ్య రంగంలో సూచికల్లో ప్రగతికి సంబంధించి ఆరోగ్య కార్యకర్తల ద్వారా చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వే (ఎన్‌సీడీ 3.0)లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ముందస్తు పరీక్షలు ఆరోగ్య భద్రతకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చుతాయనే విషయాన్ని ప్రజలకు వివరించారు. సందేహించకుండా, నిర్లక్ష్యం చేయకుండా, ఆలస్యం లేకుండా చేయించుకునే పరీక్షలతో ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై దృష్టి:**
ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో, విద్యా హక్కు చట్టం అమలు ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలనే నిబద్ధతతో ప్రధానంగా ఆకాంక్షిత బ్లాకుల్లో ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై అధికార యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఇందులో భాగంగా మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 79 మంది ఉపాధ్యాయులకు కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు, శుక్రవారం నిర్వహించిన సహిత విద్య శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులను గుర్తించడం, సైన్ లాంగ్వేజ్, బ్రెయిలీ లిపి, విద్యా హక్కు చట్టం-11 సూచికలు, అందుబాటులో ఉన్న ఉపకారవేతనాలు తదితరాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించగా, కలెక్టర్ లక్ష్మీశ శిక్షణ పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు సమాన విద్యావకాశాలు అందించినప్పుడే వారి సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్జనలో ఉన్న అవరోధాలను తొలగించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. పదో తరగతి విద్యార్థులతో కూడా కలెక్టర్ ముచ్చటించి, త్వరలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వారి సన్నద్ధతను పరిశీలించారు. ప్రస్తుత సమయం చాలా కీలకమని.. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

**రూ. 300 దినసరి వేతనం ఉపాధి హామీ కూలీల హక్కు:**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో చేపట్టాల్సిన పనులపైనా కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఉపాధి హామీ కూలీలతో ఆయన ముచ్చటించారు. పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. నీటి వనరు, ఆయకట్టు, పంపింగ్ హెడ్, పంపు సెట్లు, పంపు హౌస్ తదితర వివరాలను పరిశీలించారు.

క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, పెనుగంచిప్రోలు బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, డ్వామా పీడీ ఎ.రాము, పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, తహసీల్దార్ శాంతిలక్ష్మి, ఇతర మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో రాష్ట్ర చేనేత వస్త్ర మేళా ప్రదర్శన- ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి, తిరుచానూరు



ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్ కల్చరల్ సొసైటీ చైర్మన్ చెరెడ్డి మంజుల రెడ్డి ,ఏవో ఖాదర్ వల్లి, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.ఈ వస్త్ర ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ,చెరెడ్డి మంజుల రెడ్డి. వస్త్ర ప్రదర్శన కార్యక్రమంలోని స్టాళ్లను తిలకించిన ఎమ్మెల్యే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేతలు నేసిన వస్త్రాలను,ఆ విధానాని చేనతలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నానివస్త్ర ప్రదర్శనలో ఓ చీరను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే గారికి రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన సొసైటీ వారు నూతన వస్త్రాన్ని బహుమతిగా ఇచ్చిరు.అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతలను ఆదుకోవాలి అని దూర దృష్టితో, సంకల్పంతో తిరుపతిలో ఈ చేనేత మేళా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.గత 5 సంవత్సరాలలో వైసిపి పాలకులు రాష్ట్రంలో గాని తిరుపతిలో తుతూ మంత్రంగా వస్త్ర ప్రదర్శన నిరవహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు తెలపడానికి చేనేత మేళా అనేది ఒక నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేతలను ఆదుకోవాలని ఒక గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలలో చేనేతలకు తిరుపతి శిల్పారామంలో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించడం చాలా సంతోషం అని తెలిపిన ఎమ్మెల్యే. ప్రస్తుతం ఈ చెనేత వస్త్ర ప్రదర్శనలో సుమారు 60 స్టాళ్లను ప్రదర్శించడం జరిగింది. రాబోయే రోజుల్లో దీన్ని మరింత పెంచేలా చూడాలని ఉన్నతఅధికారులకు తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శిల్పారామం చైర్మన్, సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత శిబిరానికి ఎన్.ఎస్.పి.ఆర్.విద్యార్థిని-అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైంది. కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న జే.దుర్గ జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని దుర్గ మహారాష్ట్రలోని కోల్హాపూర్ లో శివాజీ యూనివర్సిటీలో ఈ నెల 16 నుండి 22 వరకు వారం రోజుల పాటు జరిగే శిబిరంలో ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా ఎంపికై ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. గత రెండేళ్లుగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం తరఫున జరిగే అన్ని కార్యక్రమాల్లో సదరు విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా చురుగ్గా పాల్గొంటున్నందున ఎస్కే యూనివర్సిటీ అనంతపురం ఎన్ఎస్ఎస్ విభాగం జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. అనేక రాష్ట్రాల నుండి ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనే ఈ జాతీయ సమైక్యత శిబిరంలో తమ కళాశాల విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా ఎంపికై, క్యాంపులో పాల్గొనడం కళాశాలకే గర్వకారణమన్నారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు, సహచర విద్యార్థులు, పట్టణవాసులు అభినందించారు. జాతీయ సమైక్యాతా శిబిరానికి ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం తరఫున ఆంధ్రప్రదేశ్ టీమ్ గా ఎంపికైన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ క్యాప్ లను బహూకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేసులు, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మి, అధ్యాపకులు యశోద, ఎల్. ఆర్.రమేష్, రవి నాయక్, పిడి విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు పాల్గొన్నారు

## ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవ పూజలు

### -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని మేళాపురం దండు రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణలో 27 అడుగుల ఏకశిల ఆంజనేయస్వామి విగ్రహం ప్రథమ వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి తదితర ప్రముఖులు ఏకశిర ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక వార్డు కౌన్సిలర్ శివ, కౌన్సిలర్ మహేష్ గౌడ్, నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కవితా రెడ్డి, శ్రీరాములు, నవీన్, కిష్టప్ప మరియు ఆలయ కమిటీ సభ్యులు నారాయణస్వామి, గంగప్ప, రామాంజనేయరెడ్డి, సురేష్, రవి, మూర్తి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రతీ ఒక్కరూ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

### - అనంతపురంలో భారీ బైకు ర్యాలీ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నెల రోజుల నుంచి "రోడ్డు ప్రమాదాల కట్టడిపై ప్రజల్లో అవగాహన... ఉల్లంఘనలపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనంతపురం నగరంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ, గత నెల 15వ తేదీ నుంచి ఈ నెల 15 వరకు జిల్లాలో పోలీసు, ఆర్టీఏ, రెవెన్యూ యంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మాసోత్సవాలలో భాగంగా రోడ్డు సేఫ్టీపై వివిధ రూపాల్లో ప్రజల్లో అవగాహన తీసుకొచ్చామన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, "జిల్లాలో సుమారు 500 కిలోమీటర్ల దాకా జాతీయ రహదారులు ఉన్నాయి. ఇదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు హెల్మెట్ ధరించి ఈ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది " అన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు.




**ఎస్పీ నేతృత్వంలో భారీ బైకు ర్యాలీ:**
జిల్లా ఎస్పీ పి.జగదీష్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి.ఐలు, ఎస్సైలు, సిబ్బంది హెల్మెట్లు ధరించి జిల్లా పోలీస్ కార్యాలయం (డిపిఓ) ముఖద్వారం నుంచి అంబేద్కర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్ , సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ మీదుగా తిరిగి అదే రహదారులపై డిపిఓకు చేరుకున్నారు.

# ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు మాట్లాడుతూ శ్రీ దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8, 1972) గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించినవారు . రెండుసార్లు అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రేసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది.దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్యగారు. పాలనలో కూడా తనదైన ముద్రవేసి.. ప్రజల హృదయాల్లో నిలిచి పోయారని, నేడు దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా మనం తప్పనిసరిగా ఘన నివాళులు%-% అర్పించడం మంచిదని, మహోన్నత విలువలు కలిగిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తుందని ఒక ఆంగ్ల పత్రిక పై కేసును

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పై నిరాధారమైన అసత్య ప్రచారాలు చేస్తున్న ఓ ఆంగ్ల పత్రిక, ఎడిటర్ డి. ఎస్ మూర్తి నాయుడి పై పిర్యాదు చేసిన గిరిజన నాయకులు బుచ్చి రాజు, చిర్రి రాంపండు.తమ నాయకుడి పరువు కి భంగం కల్పించడమే కాకుండా కావాలని అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# సొంత నిధులతో తోరలు పెట్టుకుంటాను అన్న అడ్డు చెబుతున్న అధికారులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామంలో సచివాలయం పై పలు ఆరోపణలు చేస్తున్న గ్రామస్తులు సమస్య చెప్పిన పట్టించుకోవడం లేదని ఆరోపణ. ఇటీవల జరిగిన గంధం లక్ష్మి అనే మహిళ ఇంటిముందు డ్రైనేజీ త్రవ్వగా ప్రహరీ గోడ పునాది బయటపడింది దీని కారణంగా బాధితులు సొంత వ్యయంతో తురాలను పెట్టే ప్రయత్నం లో పంచాయితీ వారు అడ్డుపడటం జరిగింది. విషయం తెలుసుకున్న టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పులుమోలు శివాజీ, మండల తెలుగు యువత సెక్రటరీ పేరు బోయిన దాము, ఎంపీటీసీ పుసం ఉదయ్ కుమార్, టిడిపి నాయకలు బరగడ రాజు మరియు జనసేన నాయకులు సచివాలయం పై మండిపడుతు బాధితులకి తక్షణమే న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో త్రాగునీరు మరియు పలు సమస్యలు సచివాలయం అధికారులకి చెప్పిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు చెప్పిన మాట పట్టించుకోవడంలేదని ప్రభుత్వం మారిన అధికారం మారలేదని సచివాలయం పై మండిపడుతూ ఇక వారి వైఖరి మార్చుకోకుంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వెంకంపాలెం గ్రామస్తులతో సర్పంచ్, పీసా కమిటీ అధ్యక్షుడి సమావేశం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ వెంకంపాలెం గ్రామస్తులతో సర్పంచ్ పిట్ట రామారావు, పీసా కమిటీ అధ్యక్షుడు కోటం జయరాజు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల బాగోగులు అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్య ఉంటే నాకు చెప్పతే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి పాటుపడతామని గ్రామస్తులకు హామీ హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపెదలు బ%శీ%ధ నాగేశ్వర్ రావు, పునే రమేష్, బి.బుచ్చయ్య, బి.బద్రయ్య, పి,దుర్గరావు, బి. పసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మీటింగ్ హాళ్ల నిర్మాణం


ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని రేకపల్లి ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్బలంక, తోటపల్లి గ్రామాలలో మీటింగ్ హాలును శుక్రవారం నిర్మించారు. ఈ మీటింగ్ హాలు గ్రామ సమస్యలు మరియు హెల్త్ క్యాంపు, పల్స్ పోలియో క్యాంపులకు ఉపయోగపడుతుందని గ్రామస్తులు అందరూ కలిసి స్వచ్ఛందంగా ఈ కమిటీ హాలును నిర్మించుకోవడం జరిగింది. అందుకుగాను ఏ ఎస్ డి ఎస్ సంస్థ తోటపల్లి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 178 నిత్యవసర సరుకుల కిట్స్, దర్బలంక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గ్రామస్తులకు 50 నిత్యవసర సరుకులు కిట్స్ ను పంపిణీ చేశారు. గ్రామాలలో సమస్యలు పరిష్కరించు కొనుటకు మాగ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించిన ఏ ఎస్ డి ఎస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ గాంధీ బాబు కి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డి ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ సిహెచ్ సాయి చైతన్య, క్లస్టర్ కోఆర్డినేటర్ సౌజన్య, నేరుపటి రవి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# మరమత్తులతోనే సరిపెడుతున్న రోడ్డు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



నిత్యం రద్దీ ఉండి,వాహనాలు పాదచారులు తిరిగే రహదారి..మండల కార్యాలయాలు కు వెళ్లే రేఖపల్లి ప్రధాన కూడలి. గత కొద్ది సంవత్సరాలుగా ఆ రోడ్డులకు మరామత్తు పనులకు కూడా నోచుకోలేదు. ఎప్పుడైనా రోడ్డు వేయకపోతారా అని ఎదురుచూసిన ప్రజలకు ఈసారి మళ్లీ మరమత్తులతోనే సరిపెడుతున్నారు. రోడ్డు మొత్తం మట్టిమయం అయితే కనపడే రోడ్డుకి అక్కడక్కడ మాత్రమే మరమ్మత్తులు చేస్తున్నారు. కనీసం మట్టినైన తొలగిస్తే రోడ్డు శుభ్రపడుతుంది ఆ మట్టిలోనే మరమ్మత్తులు చేపడుతున్నంతో మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు పరిశీలించకుండా ఇష్టానుసారంగా అసలు గోతులను వదిలేసి కనపడే గోతులను మాత్రమే మరమ్మతులకు సిద్ధం చేశారు. దీనిపై మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ వరదలు వస్తే ఈ దారి గుండానే మండల కార్యాలయాలకు, పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి ఉపయోగపడుతుంది. అటువంటి రహదారిని కనీసం ఎవరికి పట్టనట్లు కనపడిన గుంతలు మాత్రమే పూడుస్తున్నారని సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని పూర్తిస్థాయి పనులను చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల మీద ఉండాలని కోరుకున్నాను

**-ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు.**
**- శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రఘురామకృష్ణం రాజు.**

ప్రజాభూమి భీమవరం





ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భీమ వరం శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని కోరుకున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు అన్నారు.. శుక్రవారం మావుళ్ళమ్మ వారి 61వ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గున్నారు. ముందుగా రఘు రామ కృష్ణంరాజు మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆలయ వేద పండితులు పూర్వంతో రఘు రామిరెడ్డి స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణా ధికారి అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, రఘురాం కృష్ణంరాజును శా లువాతో సత్కరించారు. రఘురామ కృష్ణంరాజు పేరిట అమ్మవారికి అర్చకులు పూజలు నిర్వహించారు అమ్మవారి శేష వస్త్రం ప్రసాదంను అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీకి చెందిన తూటారపు ఏడు కొండలు, కొప్పుల సత్తిబాబు, తేజ తదితరులు అన్న సమారాధనలో భాగంగా అమ్మవారికి మహా నివేదన చేసిన ప్రసాదమును రఘురామకృష్ణ రాజు కు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నాగరాజు, అడిషనల్ ఎస్పీ భీమారావు, డిఎస్పి రావూరి గణేష్ జై సూర్య, వన్ టౌన్ సిఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల విజయానికి కృషి చేయాలి

**రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.**

ప్రజాభూమి,బుట్టాయగూడెం.





నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరా భక్తుల రాజశేఖర్ కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు,ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కోరారు. మండలంలోని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక కార్యాచరణ సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కొరకు ఈ నెల 27 వ తేదిన జరగు ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బూత్ ఇన్చార్జిలు కష్టపడి ప్రతి గ్రాడ్యుయేట్ ను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ పై వేసి రాజశేఖర్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు, పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో సుమారు 5600 ఓట్లు గాను ప్రతి గ్రాడ్యుయేట్ కూటమి తరపున నిలబడిన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ కి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ పరిశీలకుడు విజయకుమార్ మాట్లాడుతూ బుట్టాయగూడెం మండలంలో ఉన్న 2 బూత్ ల ఇంచార్జ్ లు మండలంలో ఉన్న సుమారు 900 ఓట్లు గాను ప్రతి ఒక ఓటర్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు , బూత్ ఇంచార్జ్ లు వెళ్లి తమ ఓటును కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీటింగ్ అనంతరం బుట్టాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను తమ అమూల్యమైన ఓటును పేరాబత్తుల రాజశేఖర్ కి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అనపర్తి వెంకట్ నారాయణ, కూటమి పార్టీల నేతలు కరాటం సాయి, కరాటం ఉమామహేశ్వరరావు, గద్దమడుగు రవికుమార్, వంక కాంచనమాల, పారేపల్లి రామారావు, మొగపర్తి సోంబాబు, యంత్రప్రగడ శ్రీనివాసరావు, చింతల వెంకట రమణ, జారం చాందిని విద్యాసాగరిక, పారేపల్లి నరేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటిడిఎ లో దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను ఐటిడిఎ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోట రామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం వద్ద శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కె.రాములు నాయక్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ రాబోయే తరాలకు స్ఫూర్తి దాతగా నిలిచిన దామోదరం సంజీవయ్య నిజమైన ప్రజా సేవకుడు అని కొనియాడారు. వృద్ధులకు పెన్షన్ స్కీమును సృష్టించి, అమలు చేసిన ఘనత దామోదరం సంజీవయ్యకు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా కాపులకు రిజర్వేషన్ కల్పించిన ప్రజాస్వామ్య వాది అని అన్నారు. ఈ కార్యక్రమంలోఐటిడిఎ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో“ఘనంగా సరోజినీ నాయుడు జయంతి”

ప్రజా భూమి, కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచన మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో భారత కోకిల “సరోజినీ నాయుడు జయంతి” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు సరోజినీనాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ మన దేశంలో మహిళల అభివృద్ధి కొరకు సరోజినీ నాయుడు గారు ఎంతో కృషి చేయడంతో పాటు దేశ స్వాతంత్ర్య సమరయోధురాలిగా, తొలి మహిళా గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని సరోజినీ నాయుడు గారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్ , పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, ఉమ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.సి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు ఓటును వేసి గెలిపించండి

ప్రజాభూమి,వి.ఆర్.పురం

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి కూటమి అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న పేరాబత్తుల రాజశేఖరం కు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని, టీడీపీ నాయకుడు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్ పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి కూటమి అభ్యర్థి విజయం కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని రేఖపల్లి గ్రామం వద్ద మండల టీడీపీ నాయకులు గ్రామంలోని పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి, కరపత్రాలు పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న ఖాళీ గడిలో ‘1’ (ఒకటి) అంకె మాత్రమే రాయవలెను. పోలింగ్ స్టేషన్లో ఇచ్చిన పెన్నును వాడవలెనని, ఏ రకమైన ఇతర గుర్తులను అనగా లి మార్కు రాయకూడదనీ, ఏ రకమైన ఇతరమైన వ్యాఖ్యలు కూడా బ్యాలెట్ పేపర్లో రాయకూడదనీ తెలియ జేశారు. మీ విలువైన ఓటుతో కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుని, పట్టభద్రుల సమస్యలను పరిష్కరించు కావాలని, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని, స్వర్ణాంధ్రను నిర్మించుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బురకా కన్నారావు, బీరపు ప్రకాశరావు, పెందుర్తి సుదర్శనరావు, సవలం రాజేంద్ర ప్రసాద్, ముత్యాల సిద్దు పాల్గొన్నారు.



# రెవిన్యూ భూములకు ఇచ్చినట్లే, పోడుభూములకు కూడా రైతు భరోసా ఇప్పించండి

- **కొండరెడ్ల గిరిజనుల మనోవేదనలు ప్రభుత్వం అర్థం చేసుకోవాలి.**
- **పోడు భూములకు పట్టాలు ఇచ్చారు కానీ రైతు భరోసా ఎందుకు ఇవ్వరు?**
- **నియోజక వర్గ ఎంఎల్ఏ, ఐటీడీఏ పీఓ స్పందించాలని కొండరెడ్లు వేడుకోలు.**

ప్రజాభూమి వి.ఆర్.పురం.



పోలవరం ముంపు మండలాలలోని గిరిజనుల సాగులో ఉన్నా పోడుభూములు చాలానే ఉన్నాయి, ప్రభుత్వం రెవిన్యూ భూములకు ఇచ్చినట్లే, అటవీ హక్కుల చట్టం 2005.కి ముందు నుండి సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు ఇచ్చి ఉన్నవాటికి రైతు భరోసా ఇప్పించాలని, తమ్మిలేరు పంచాయితీ పరిధిలో పోడు భూములను సాగు చేసుకుంటున్న కొండరెడ్డి గిరిజనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొండరెడ్డి గిరిజన రైతులు మాట్లాడుతూ రెవెన్యూ పట్టా భూములకు రైతు భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది, కాని ఇంకా రెవిన్యూ భూమి లేకుండా అప్పటి నుండి ఇప్పటి వరకు పోడుభూముల మీదనే కొన్ని కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని అన్నారు. అటువంటి గిరిజన ట్రైబల్ కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారు కుటుంబాలను పోసించుకోలేక, పిల్లలకు పై చదువులు చదివించు కోలేక, సతమత మవుతున్నారని అన్నారు. రెవిన్యూ భూమలకు రైతు భరోసా కల్పించారు, తుమ్మిలేరు గ్రామ పంచాయితీ గ్రామాలలోని అధికంగా పోడుభూములకు సాగు చేసుకొని జీడిమామిడి తోటలు పెంచుకొని అందులో నుంచి వచ్చే ఆదాయని వారి కుటుంబ పోషణ సరి పోతున్నాయి. కాగా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆకుల వెంకటరమణ సారవతో అక్కడి పోడు వ్యవసాయం చేసే రైతులకు పట్టాలు ఇచ్చారు. పట్టాలు ఇచ్చి ఇప్పటివరకు ఆరు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి కి కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక భరోసా కల్పించలేదని వారు వాపోతున్నారు. పట్టాలు ఇచ్చి పోడువ్యవసాయం చేస్తున్న రైతులకు కూడా రైతు భరోసా అన్నదాత సుఖీభవ ఇచ్చి ఆదుకోవాలని స్థానిక ఎంఎల్ఏ, ఐటీడీఏ పీవో లను బాధిత కొండరెడ్ల గిరిజనులు వేడుకొంటున్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల రత్నకుమార్ రెడ్డి, పొగల మంగి రెడ్డి, అందెల మంగి రెడ్డి, కోపల నాగిరెడ్డి, సుత్రు రంగారెడ్డి, వాళ్ళ విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## తేటగుంట గ్రామం ఎర్రకోనేరులో ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ని గెలిపించాలంటూ ప్రచారం



ప్రజాభూమి తుని

మాజీ ఆర్థిక శాఖ మాత్యులు యనమల రామకృష్ణుడు, తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు యనమల దివ్య ఆశీస్సులతో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తులు రాజశేఖర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్టీఏ కూటమి నాయకులు కోరారు. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీ ఎర్ర కోనేరు గ్రామంలో గజ్జి అప్పలరాజు ఆధ్వర్యంలో రాజశేఖర్ కు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిశీలకురాలు, మాజీ మేయర్ సుంకర పావని నియోజకవర్గ యువ నాయకులు యనమల రాజేష్,కూటమినాయకులు అబ్బాయి, సుర్ల లోవరాజు, పప్పు నవీన్, కలగా శ్రీను, గజ్జి రాంబాబు, పప్పు వీరబాబు, కొల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో జీరో వేస్ట్ పారిశుద్ధ్య కార్యక్రమం





ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కేవీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలో ఎర్రవరం,రమణయ్యపేట గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో జీరో వేస్ట్ కార్యక్రమాల నిర్వహణకు ప్రజల సహకరించాలన్నారు.వర్మి కంపోస్ట్ లు సమర్థవంతంగా నిర్వహించాలని, మిత్ర పురుగులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.అదేవిధంగా లింగంపర్తి,జె. అన్నవరం, మర్రివీడు, రమణయ్యపేట, సిరిపురం, పేరవరం,భద్రవరం గ్రామపంచాయతీల జీరో వేస్ట్ కార్యక్రమంను క్రాప్ మిత్రలచే నిర్వహింపబడినట్లు ఎంపీడీవో ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తూర్పులక్ష్మీపురం,సి రాయవరం, పేరవరం,భద్రవరం,ఎర్రవరం పంచాయతీ కార్యదర్శిలు,సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా పారాబత్తుల రాజశేఖర్ విజయం కోసం ప్రచారం చేపట్టిన తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆదేశాల మేరకు ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి పేరాబత్తుల రాజశేఖర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఈరోజు జగ్గంపేట టౌన్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం అధ్యక్షులు మరిశే రామకృష్ణ, మరిశే శ్యామల , మండల ఐటీ కోఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, గోన శివ, పాఠంశెట్టి రమేష్, అడబాల వీరబాబు గ్రాడ్యుయేట్స్ ని కలిసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది.


## ఇర్రిపాకలో ఏర్పాటు చేస్తున్న శివల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానించిన కమిటీ సభ్యులు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల ఆలయం వద్ద ఈనెల 17వ తేదీ ఉదయం 11:55 నిమిషములకు శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శుభవేళ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు కి ఆహ్వాన పత్రికలు అందిస్తున్న శివ కేశవుల ఆలయ ఆహ్వాన కమిటీ సభ్యులు

## వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఇన్నేటి ఉమామహేశ్వరావు గారి మేనకోడలు సువర్ణపుడి వనజ సాయిశ్రీ వివాహ వేడుక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సత్తిరాజు పాల్గొన్నారు

## జన సైనికులు అందరికీ తుమ్మలపల్లివిజ్ఞప్తి

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులకు కార్యకర్తలకు వీర మహిళలకు అందరికీ మీ తుమ్మలపల్లి నమస్కారం. ఈనెల 27వ తేదీన జరగబోయే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న జనసేన నాయకులు నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను కలిసి వారిని పేరాబత్తుల రాజశేఖర్ కి తమ మొదటి ప్రాధాన్యత ఓటుని వేసి గెలిపించవలసిందిగా కోరుతూ మన జనసేన పార్టీ తరఫున క్యాంపెనింగ్ చేయవలసిందిగా కోరుతున్నాం. అదేవిధంగా ఆయా గ్రామాల్లో ఉన్న పట్టభద్రుల అందరితో మీటింగ్ ఏర్పాటు చేసి నాకు తెలియజేస్తే మీతో కలిసి శ్రీ పేరాబత్తుల రాజశేఖర్ గారికి మద్దతుగా ఆయా గ్రామాల్లో జనసేన పార్టీ తరఫున క్యాంపెనింగ్ లో పాల్గొంటాను.

## రక్తదానంతో పలువురికి ప్రాణదానం: వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### జిల్లా ఎస్పీ బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




రక్తదానం చేయడం వల్ల పలువురికి ప్రాణం దానం చేసిన వారు అవుతారని అలాగే ద్విచక్ర వాహనదారులు వారు తప్పక హెల్మెట్ వినియోగించాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల చాలావరకు ప్రాణ నష్టం తగ్గుతుందని చెప్పారు. శుక్రవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా కాకినాడ సంజయ్ నగర్లో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా హాజరైన డ్రైవర్లకు వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ పద్మావతి నేతృత్వంలో రక్తదానం చేయడం హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని పద్మావతి చెప్పారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగడం వల్ల ఎక్కువమంది మృతి చెందుతున్నారని వేగం తగ్గించాలని అలాగే నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని చెప్పారు. అంతకుముందు ఎస్పి బిందు మాధవ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి, రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులకు సేకరించిన రక్తంను అందించారు. ఈ రక్తదాన శిబిరంలో పలువురు పాల్గొని రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కే శ్రీధర్, కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, డిఎంహెచ్ఓ జె నరసింహ నాయక్, ట్రాఫిక్ సిఐ ఎన్ రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి మురళీకృష్ణ, రోడ్ సేఫ్టీ సభ్యురాలు బోడపాటి కాంతం, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, టీచర్ పావని, రవాణా, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సమర్థవంతంగా నిర్వహించాలి.

### కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకట్రావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ







ఈ నెల 27న జిల్లాలో జరిగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించాలని తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఏఆర్వో, కాకినాడ జిల్లా రెవెన్యూ జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో పీవో, ఏపీవో, సెక్టార్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో జె.వెంకటరావు..కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలకు సంబంధించి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు -2025 పోలింగ్ కేంద్రాల్లో విధులు- పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ మెటీరియల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, పీవో డైరీ, టెండర్ ఓటు, సీక్రెస్సీ ఆఫ్ ఓటు, బ్యాలెట్ పెపర్ ఎకౌంటు, పోలింగ్ ఏజెంట్లు, మైక్రో అబ్జర్వర్ల విధులు, పోలింగ్ కేంద్రాలు, ఫర్నిచర్, విద్యుత్, పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం వంటి అంశాలను ఏఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవో ఎస్ మల్లి బాబు పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, బ్యాలెట్ పత్రం బ్యాలెట్ బాక్సుల విధానంలో పోలింగ్ జరుగుతుందన్నారు.ఈ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలింగ్ సిబ్బంది కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో విధులు నివర్తిస్తున్న ఇతర సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ వివరాలతో కూడిన ఫారాలను సక్రమంగా పూర్తి చేయాలన్నారు. తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 70,540 మంది ఓటర్లకు 21 మండలాల్లో 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ప్రక్రియ ఈ నెల 27న గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు. పీవోలు 123మంది, ఏపీవోలు 123 మంది, 21మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ఏర్పాటుచేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూముకి సురక్షితంగా తరలించేంతవరకు అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సిబ్బంది అంతా సమర్థవంతంగా పని చేయాలని ఆయన తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు12 కొత్త జంటలకు రూ.2,40,000 పెళ్ళికానుకలు అందించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా 12 కొత్త జంటలకు ఒక్కొక్క జంటకు 20 వేల రూపాయలు చొప్పున 2,40,000 రూపాయలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుకలు అందించారు. గండేపల్లి మండలానికి చెందిన నాలుగు జంటలకు, జగ్గంపేట మండలానికి చెందిన రెండు జంటలకు, కిర్లంపూడి మండలానికి చెందిన మూడు జంటలకు, గోకవరం మండలానికి చెందిన మూడు జంటలకు పెళ్ళికానుకలు అందించారు ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఎన్నికలలో గ్రామాలు తిరుగుతూ నా సొంత ఈ జెండాలో భాగంగా ఆడబిడ్డ పెళ్లికి 20,000 రూపాయలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందించాలని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా నియోజవర్గం పరిధిలో ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే ఆడబిడ్డకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20000 రూపాయలు పెళ్ళి కానుక అందిస్తున్నామని ఫిబ్రవరి 14వ తేదీ రికార్డు స్థాయిలో 12 కొత్తజంటలకు రెండు లక్షల నలభై వేల రూపాయలు చెక్కులు అందించామని ఎవరైనా ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే తొమ్మిది రోజులు ముందు జగ్గంపేట లోని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారికి పెళ్ళికానుక అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, అనుకుల శ్రీకాంత్, పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, బద్ది సురేష్, కాళ్ల వెంకటేష్, నకిరెడ్డి సూర్యావతి, గద్దె మారుతి, సియాధుల పెద్దకాపు, మురా సత్తిబాబు, పుర్రె సూరన్న,బూరుగుపూడి బుజ్జి, మల్లేపల్లి భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితుల మంత్రోచ్ఛారణతో ప్రతిధ్వనించిన ఇర్రిపాక శివ కేశవుల ఆలయం

### రెండవ రోజు విశేష పూజల్లో జ్యోతుల నెహ్రూ కుటుంబం

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివ కేశవుల ఆలయాల వద్ద కోటిలింగేశ్వరుడు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివ కేశవుల ప్రతిష్ట రెండవ రోజు పూజలు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వైఖానస ఆగమ పండితులు శ్రీమాన్ పాణింగిపల్లి సత్యపవన్ కుమారాచార్యులు, కామేశ్వర శర్మ వారు నిర్వహించిన కోటి లింగేశ్వర స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశవం, వాస్తు పర్యగ్ని కరణ హోమం, మధ్యాహ్నం గణపతి, చండీ, సర్వ దేవతల హోమాలు, సాయంత్రం కోటిలింగేశ్వర స్వామి వారికి పంచగవ్య సహిత జలాధివాసం జరిగాయి. వేంకటేశ్వర స్వామి వారికి విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం , చతుర్దశ నవ కలశ ఆరాధన గోపూజ, పంచగవ్యాధివాసం, అధివాస ప్రధాన హోమములు , కుంభారాధనలుజరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన ఇర్రిపాకలో ఏలేరు నది తీరాన శివ కేశవుల ఆలయం వద్ద కోటిలింగేశ్వరుడు, వెంకటేశ్వర స్వామి కలయికతో శివ కేశవుల ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులందరికీ సకల ఏర్పాట్లు చేశామని వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం తీర్థప్రసాదాలు అందిస్తామని భక్తులందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట సర్వారాయుడు సునీత దంపతులు, జీను మణిబాబు, భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, బస్వా చినబాబు సత్యం రాజా, మండపాక అప్పన్న దొర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుని కౌన్సిల్ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

### టీడీపీలోకి లైన్ కట్టిన వైసీపీ కౌన్సిలర్లు

ప్రజా భూమి తుని



వైకాపా కౌన్సిలర్లు జంప్ జిలానీ నేనా.తాజా రాజకీయ సమీకరణాలు విశ్లేషిస్తే ఒఔననే సమాధానం వస్తుంది. మున్సిపల్కౌన్సిలర్లను గుప్పిట్లో పెట్టుకుని ఇన్నాళ్ళు చెలాయించిన వైకాపా అధినాయకత్వం పై ఆపార్టీ తిరుగుబాటు బావుటా ఎగుర వేసారు.అప్రజాస్వామికంగా కౌన్సిలర్లను కిడ్నాప్ చేసి తమ అభిప్రాయాన్ని బేఖాతరు చేసిన వైసీపీ కౌన్సిలర్లు టీడీపిటచ్ లోకి వెళ్ళారు.ప్రజాస్వామ్య వాదులు ఎన్నికను అడ్డుకున్నారు . ఈనేపథ్యంలో కౌన్సిలర్ల అభ్యర్ధన మేరకు వైసీపీ కౌన్సిలర్ల అభ్యర్ధన మేరకు వైస్ ఎన్నిక స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిపించాలని ఎమ్మెల్యే యనమల దివ్య అధికార్లను ఆదేశించారు వైసీపీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారయనుగంటిఅంతర్గత విభేదాలు ఒంటెత్తు పోకడలను పరాకాష్టకు చేరడం గతనాలుగేళ్ళలో వార్డుల్లో అభివృద్ధి ఛాయలు కనిపించక పోవడంతో వైసీపీ కౌన్సిలర్లు తమకు టచ్ లోకి వచ్చారని మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ చెప్పారు.తుని కూటమి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఇప్పటికేముగ్గురు టీడీపీలో చేరారని మరో 14 మంది రేపు తెలుగుదేశంలో చేరబోతున్నాని ఆయన చెప్పారు.వైకాపా నెతలు అరాచకాలు సృష్టిస్తే తాటి తీస్తామని హెచ్చరించారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డుల ఆకస్మిక తనిఖీ

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జోనల్ మలేరియా అధికారి లక్ష్మీ నాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆసుపత్రి లోని ల్యాబ్ ను పరిశీలించారు. అనంతరం డెంగు, మలేరియా, కీటక జ నిత వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ల్యాబ్ కు సంబంధించి న రికార్డ్స్ పరిశీలన చేశారు. డాక్టర్ శ్రీకాంత్ తో మాట్లాడి అన్ని విషయాలు తెలుసుకున్నారు. రికార్డ్స్ పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల లో డ్రై డే &ఫ్రైడే ప్రతి శుక్రవారం చేయాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రం గా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. లార్వా సర్వే చేయాలని అన్నారు. ప్రజలకు ఆరోగ్య విద్యద్వారా వ్యక్తి గత పరిశుభ్రత ప్రాముఖ్య తను తెలియ జెయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి శ్రీకాంత్ తోపాటు ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, జోనల్ ఆరోగ్య విస్తరణ అధికారి నిత్య పూజయ్యమలేరియా సబ్ యూనిట్ అధికారి లక్షుమయ్య ,,ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ఫార్మాసిస్ట్ జగదీశ్, స్టాఫ్ నర్స్ రమాదేవి, ఏపాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అన్నా ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం టౌన్ స్థానిక జవహర్ నగర్ కాలనీ నందు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు గృహంలో వైస్సార్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు నూతనంగా నియమింపబడిన ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుమ్మ రాజేంద్రప్రసాద్ గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైసీపీసమన్వయకర్త అన్నా రాంబాబుని దుశాలువ,పూలమాల,బుకేతో సన్మానించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నా మీద పెట్టిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తను అని అన్నా రాంబాబు కి తెలియపరచడం జరిగింది.

# మునిసిపల్ ఆవరణలో గోవులు ఉన్న ప్రదేశాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మున్సిపల్ కమిషనర్ నారాయణ తో కలిసి బిజెపి నాయకులు మున్సిపాలిటీ వద్ద గోవులు ఉంచిన ప్రదేశాన్ని పరిశీలించడం జరిగినది ఆవుల మేత కోసం సాదు నరేష్ 300 కేజీల వెజిటబుల్స్ ని అందజేయడం జరిగినది అలాగే మార్కాపురం శివాలయం మాజీ చైర్మన్ కేశవ ఒక టాక్టర్ గడ్డి ఇస్తానని ముందుకు వచ్చారు బిజెపిపట్టణ అధ్యక్షులు ఖాదర్తి ఆంజనేయులు ఒకరోజు దానా కోసం వెజిటబుల్స్ ఆకుకూరలు అందజేస్తానని తెలిపారు ఇంకా ఎవరైనా దానా అందజేయదలచిన వారు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఆవులకు ఫుడ్ అందజేయగలరు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ కిరణ్ శాతరాజు పల్లి ప్రవీణ్ రమణ బాదినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసిన జవ్వాజి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం.సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో మానవసేవే మాధవ సేవగా భావించి నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మనం ఖర్చుపెట్టి ప్రతి రూపాయి పేదవాడి చెంతకు చేరాలనే ఆశయంలో భాగంగా నేడు ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన షేక్. సిరాజ్ ద్దీన్ అనే వ్యక్తికి రెండు చేతులు పడిపోయి గత ఐదు సంవత్సరములుగా మంచానికే పరిమితమై ఉన్న సొమ్ము అంతా వైద్యానికి ఖర్చు పెట్టి రికవరీ అయ్యి ప్రస్తుతం వారికి వచ్చే పింఛన్ మీద ఆధారపడి అద్దె కట్టుకొని జీవనం సాగిస్తూ వారి కుటుంబ పరిస్థితి దుఃఖసాగరంలో మునిగిపోయినది సహాయం చేసే వారు లేక ఇబ్బంది పడుతున్నటువంటి తరుణంలో నేడు సహాయం చేయమని కోరగా తక్షణమే స్పందించి కంభం వాస్తవ్యులు జవ్వాజి సుధాకర్ ఆర్థిక సహకారంతో సిరాజ్ ద్దీన్ కుటుంబానికి బియ్యం బస్తా అందజేయడం జరిగినది ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన జవ్వాజి సుధాకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎవరైనా దాతలు ఈ కుటుంబానికి ఆర్థిక సహాయంఅందచేయాలన్నచో 9603580633 నెంబర్ని సంప్రదించ వలసిందిగా.కోరడమైనది ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో పువ్వాడ నాగేశ్వరరావు మరియు హొంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు

# రాకేష్ చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం:ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భరోసా ..!





ప్రజాభూమి,చంద్రగిరి:

ఇటీవల ఏనుగుల దాడిలో మృతి చెందిన చంద్రగిరి మండలం,నారావారిపల్లి ఉపసర్పంచ్ రాకేష్ చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని ఐటి,విద్యాశాఖ మంత్రి,యువ నాయకుడు నారా లోకేష్ భరోసా ఇచ్చారు.ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ ను మృతుడు రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.రాకేష్ కుమార్తెను ఎత్తుకుని లోకేష్ ముద్దాడారు.అనంతరం ఆయన రాకేష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండే రాకేష్ చౌదరి మృతిచెందడం తనను కలచి వేసిందన్నరు.రాకేష్ మృతి పార్టీకి తీరని లోటని,ఏనుగుల దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోవడం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు.రాకేష్ చౌదరి పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషిచేశారని ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక చురుకైన కుటుంబ సభ్యులకు కోల్పోవడం బాధాకరమన్నారు.మీకు అన్నివిధాల అండగా ఉంటామని రాకేష్ కుటుంబ సభ్యులతో అన్నారు. కుటుంబ పరిస్థితులను,నేపథ్యాన్ని లోకేష్ వాకబు చేశారు.

# పూల్వామా అమర వీరులకు నివాళులు

## - స్వచ్ఛంద రక్తదానం చేసిన ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ప్రజాభూమి, వేంపల్లె



పూల్వామా అమర వీరులకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు రక్తదానం చేసి ఘన నివాళులర్పించారు. అమర వీరుల త్యాగాలకు గుర్తుగా శుక్రవారం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ దీప్తి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ భార్గవ్ లు ప్రారంభించారు. దాదాపు 105 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఎన్ఎస్ఎస్ అధికారులు అనిల్ కుమార్ రెడ్డి, అపర్ణ, తిరుపతిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, అమృత హస్తం అధ్యక్షుడు రాజు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి ని కలిసి పశ్చిమ ప్రాంత సమస్యలను విన్నవించిన బిజెపి ఇంచార్జ్ పివి .

ప్రజాభూమి మార్కాపురం

ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజా శ్రీనివాస వర్మ శుక్రవారం ఒంగోలు వచ్చిన సందర్భంగా మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మర్యాదపూర్వక కలిశారు. అనంతరం మార్కాపురం పరిసర ప్రాంతంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు . ప్రధానంగా అసంపూర్తిగా మిగిలిన వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. సందిగ్ధ స్థితిలో ఉన్న మెడికల్ కళాశాల సమస్యను పరిష్కరించి పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



అదేవిధంగా వెనుకబడిన మార్కాపురం ను జిల్లాగా ప్రకటించి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని విన్నవించారు. పశ్చిమ ప్రాంతంలో 60 వేల ఎకరాలు అసైన్మెంట్ భూమి అందుబాటులో కలదని యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు భారీ పరిశ్రమలు స్థాపించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# మాజీ సిఎం సంజీవయ్య ఆదర్శప్రాయుడు

## - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. ఎన్.తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం దామోదరం సంజీవయ్య ఆదర్శప్రాయుడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ సంజీవయ్య అసలు సిసలైన కాంగ్రెస్ వాది అన్నారు. 38 ఏళ్ల ప్రాయంలోనే ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినట్లు తెలిపారు. కాంగ్రెస్ దళిత పక్షపాతి అని చెప్పేందుకు సంజీవయ్య ఉదంతమే చక్కటి నిదర్శనమన్నారు. నిజాయితీ, నిరాండబరుడని తులసిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధృవకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వేమారాజా, వేమయ్య, వెంకటేష్, బాషా, రవి, రమణ, నాగరాజు, మదార్, వినయ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి - హెల్మెట్ వాడకంపై అవగాహన

## - ఎస్సై తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వాహనదారులకు హెల్మెట్ వాడకంపై ఎస్సై తిరుపాల్ నాయక్ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని కోరారు. హెల్మెట్ ధరించకుండా పోవడంతో చాలా మంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, శరీర అంగవైకల్యాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించి రికార్డులు, లైసెన్సు తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. నిభందనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మోడీ ఢిల్లీలో బిజెపి కార్యాలయ నిర్మాణానికి రూ.700కోట్లు ఎవరి సొమ్మో చెప్పగలరా?

## - కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్య క్షురాలు విజయ జ్యోతి డిమాండు చేశారు

ప్రజా భూమి,కడప సిటీ :



శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి పత్రిక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ని ధులు తేవడంలో ఎన్.డి.ఎ ప్ర భుత్వం తెలుగుదేశం, బీజేపీ, కూటమి పూర్తిగావిపల మైంద ని,కేంద్ర ప్రభుత్వం నుంచి రా ష్ట్ర నికి రావాల్సిన నిధుల గు రించి ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు ఎటువంటి కృషి చేయడం లేదు.రాష్ట్ర ప్ర జలకు లబ్ధి చేకూర్చే విధంగా నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సినబాధ్యత ఆ యనపై ఉందని ఆమె డిమాం డ్ చేసారు.కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు ఇ వ్వకుండా తటస్థంగా వ్యవహ రిస్తున్నప్పుడుఢిల్లీలో రూ.700 కోట్లతో బీజేపీ కార్యాలయం నిర్మించడానికి డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఢిల్లీలో ఆర్ ఎస్ ఎస్ కార్యాలయం నిర్మా ణానికి రూ.150 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ త న విదేశీ ప్రయాణాల ఖర్చు ఎ వరు భరిస్తున్నారు అనేది దేశ ప్రజలకు స్పష్టంగా తెలియజే యాలి , కుంభమేళకు కేంద్రము రూ.2100 కోట్లు కేటాయించ గా,ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ. 7500 కోట్లు కేటాయించిందని, ప్రజల డబ్బును ఈ రకంగా ఖ ర్చు పెడుతుంటే అభివృద్ధికి ఎ క్కడినుంచి తెచ్చి ఖర్చు పెడ తారని ఆమె విమర్శించారు.జ నవరి 29న కుంభమేళలో 30 మంది ప్రాణాలు కోల్పోవడం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలబాధ్యతా రహిత్యమని ఆమె విమర్శిం రు.ప్రజల కష్టానికి,రాష్ట్రాల అభివృద్ధికి డబ్బులు ఇవ్వకుం డా,బీజేపీ పార్టీ తమ స్వప్ర యోజనాల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దారుణమన్నారు.అమెరికా స హా పలు దేశాలు వేలాది మం ది భారతీయులను దేశం తిర స్కరిస్తున్నా,కేంద్ర ప్రభుత్వం వారిని రక్షించే చర్యలు తీసుకో వడం లేదు.భారతీయ వలస దారులపై అమెరికా ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్బంధ నిర్వాసానికి మోడీ ప్రభుత్వం స్ప ందించకుండా చేతులెత్తేసింది. విద్య,ఉద్యోగం,మంచి భవిష్య త్తు కోసం అమెరికాకు వెళ్లిన భారతీయులను అవమానక రంగా వెనక్కి పంపడమే కాకు ండా సంకెళ్లతో అమెరికా సైనిక విమానాల్లో కుక్కి అమృత్ సర్ లో దింపేసి వెళ్ళింది. అది 140 మందికే కాదు మొత్తం140కోట్ల భారతీయులకు అవమానమే. దీనిపైన నరేంద్ర మోడీ గాని,వి దేశాంగ వ్యవహారాల శాఖమంత్రి గాని పట్టించుకోలేదని ఆమె మండిపడ్డారు. భారతదేశ ప్రజా స్వామ్యానికి,మత సామర్స్యానికి బీజేపీ,ఆర్ఎస్ఎస్ విధా నాలు పూర్తి వ్యతిరేకంగా ఉన్న యి.దేశాన్ని విభజించే విధము గా,ప్రజల మధ్య చిచ్చు పెట్టే వి ధంగా ఈ ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్న విషయం స్పష్టం గా అర్థమవుతోంది.అఖండ భా రతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపా డే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేకాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల ప్రజల హక్కులను పరి రక్షించి,దేశాభివృద్ధికి పట్టం క డుతుందన్నారు. దేశభవిష్యత్తు,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, మత సామరస్యాన్ని కాపాడు కునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది.ప్రజలందరూ కాంగ్రెస్ పా ర్టీకి మద్దతు ఇచ్చి,బీజేపీ కుటి ల రాజకీయం నుంచి దేశాన్ని కాపాడాలని కోరుతున్నాం ఆమె అన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల: గతంలో కంటే ఘనంగా ఉత్సవాలను నిర్వహిద్దాం.

## ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్

ప్రజా భూమి, లేపాక్షి



శిల్ప చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో ఈనెల 25 నుండి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ శుక్రవారం సాయంత్రం ఆలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ పర్యాటక క్షేత్రాల్లో ప్రముఖ పాత్ర వహిస్తున్న లేపాక్షి వీరభద్రాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యాటకులకు, భక్తులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్య ఎదురుకాకుండా పూర్తి స్థాయిలో తాగునీటిని భక్తులకు అందచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆలయంలో పూర్తిస్థాయిలో పూజల నిర్వహణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఆలయంలో స్వామివార్లకు ప్రతిరోజు విశేష అలంకరణ చేసేందుకు ప్రధాన అర్చకులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. శివరాత్రి ఉత్సవాలను కనీ విని ఎరగని రీతిలో నిర్వహించేందుకు పథకాన్ని రూపొందించామని చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్ కుమార్, దుర్గా నాని, దేవాదాయ సహాయకులు మల్లికార్జున, ధర్మకర్తల మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత రంగనాధుడు

ప్రజా భూమి, పులివెందుల టౌన్



పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేత అమ్మవారితో కలిసి హనుమాన్ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ , శశిధర్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ఉభేదారులకు అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుర ప్రజలు , ప్రముఖులు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. హనుమాన్ వాహనంపై కొలువైన శ్రీ రంగనాథుడు పులివెందుల పురవీధులలో సాయంత్రం ఊరేగారు. ఈ కార్యక్రమంలో అల్లం చిన్న రంగనాయకులు, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ పై ప్రజలకు అవగాహన కల్పించండి

## - ఎంపీడీవో ముకుంద రెడ్డి

ప్రజాభూమి ముద్దనూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన ఎలా నిర్వహించాలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ గ్రామ పంచాయతీలలో ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. అలాగే తడి, పొడి చెత్త వేరుచేయడం గురుంచి ప్రజలకి అవగాహన కల్పించడం చెత్తను ప్రతి ఒక్కరు హరిత రాయబారులకు అందించవలెనని తెలిపినారు. ఈ కార్యక్రమం లో ప్రజల భాగస్వామ్యం గౌరవ ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొనవలెనని తెలిపినారు. ఈ సమావేశములో మండల విస్తరణ అధికారి, జాతీయ ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది



## విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల



జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యం లో నేత్ర వైద్యాధికారి సుధాకర్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినిలకు గతంలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం గల వారిని గుర్తించడం జరిగింది. అలా గుర్తించబడిన దృష్టిలోపం గల విద్యార్థినిలకు శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారం తో బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ శాంతకుమా ర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, నేత్ర వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దృష్టి లోపం నివారణ కొరకు ప్రతి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యం గా ఉంటూ, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం మేరీ మంజుల, ఆశా కార్యకర్త మేరీ పద్మజ, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రజా దర్బార్ లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శు క్రవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ పెంచడం, ఉచిత గ్యాస్ అందించడం, రైతులకు 90% తో డ్రిప్పు పరికరాలు ఇవ్వడం కూడా జరుగు తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం , నిరుద్యోగ భృతి, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పనులను కూడా ప్రారంభించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చవ్వా సుదర్శన్ రెడ్డి నేత్రదానం - ఇద్దరు అంధులకు చూపు

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని ముద్దనూరు రోడ్ లోని చవ్వా సుదర్శన్ రెడ్డి (67 ) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం తో ఆయన భార్య సుభద్ర, కుమారులు వెంకట సాయినాథ్ రెడ్డి, సుమంత్ రెడ్డి, కోడళ్ళు అనురాధ,సాయిపుష్ప లు చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట రెడ్డి సమక్షంలో నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబా ద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో మధ్యంతర వయసులో అనుకోని సంఘటనల కారణంగా చూపు కోల్పోయి అంధత్వం తో బాధ పడుతున్న వారికి చూపు ఇవ్వాలనే సంకల్పం కలిగి కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు, బంధువులు మరణించిన సమయంలో నేత్ర దానానికి అంగీకరించి 9866 727534, 7093204537 లేదా 9966509364 లకు సమాచారం అందిస్తే మృత దేహం వద్దకే వచ్చి అంత్యక్రియలకు ఎలాంటి అంతరాయం కలగకుం డా కార్నియా లను సేకరించడం జరుగుతుంది. కావున అపోహలు వీడి నేత్రదానానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలని తద్వారా అంధ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానా నికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువు లు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## నేడు వెంకటరమణుని కళ్యాణం మధ్యాహ్నం అన్నప్రసాదం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత బస్టాండు సమీపం లో వెలసిన శ్రీ పద్మావతి సమేత వెంకటరమణుని దేవస్థానంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటరమణ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న ట్లు బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బి.వి. సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీదేవి,భూదేవి వెంకటరమణ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తామ ని ఆయన తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమానికి పట్టణంలోని ప్రజలు విరివిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకుని, అన్న ప్రసాదం స్వీకరించి వెంకటరమణుడి కృపా కటాక్షములు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ బృందం ఆధ్వర్యంలో బ్లాక్ డే

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ బృందం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 శుక్రవారం బ్లాక్ డే సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. 2019 వ సంవత్సరంలో జరిగినటువంటి పుల్వామా దాడి నందు ప్రాణం కోల్పోయిన జవాన్లను స్మరించుకుంటూ ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు వారి పద్ధతిలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన జవాన్లందరినీ గుర్తు చేసుకోవడం మన బాధ్యతని ఆ సందర్భంగా ఈ ఫిబ్రవరి 14 బ్లాక్ డే రోజున వీరమరణం పొందిన 40 మంది జవాన్లను గుర్తుచేసుకొని వారికి నివాళులు అర్పించామని కళాశాల కోఆర్డినేటర్ పి గౌరీ శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారద భవాని, ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ దావీద్, నరసింహ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**50 గ్రాములకు తక్కువ ఉంటే గుడ్లు తీసుకోవద్దు**

**విద్యార్థులను భోజనాల నాణ్యతను అడిగిన ఎమ్మెల్సీ**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో ఆహార నాణ్యతను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భం గా విద్యార్థులను భోజన నాణ్యతను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పెట్టే కోడిగుడ్లు సైజు తక్కువ ఉండడంతో వాటి బరువును ఆయన పరిశీలించారు. 50 గ్రాములు ఉండాల్సిన ఒక్కొక్క కోడిగుడ్డు 38 నుంచి 40 గ్రాముల లోపు ఉండడం తో కోడిగుడ్లు సప్లై చేసే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తా మన్నారు. కోడిగుడ్లు సైజు తక్కువ వస్తే తీసుకో వద్దని ప్రధానోపాధ్యాయునికి తెలిపారు. పాఠశాల లో కొన్ని సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు వెంటనే ఆయన స్పందించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణా రెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి, పటాల బాబు, కుల శేఖర్ రెడ్డి, టిడిపినాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోదకాలు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా మలేరియా అధికారిని మనోరమ**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఆకస్మిక తనిఖీలో భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒంటిమిట్ట, మరియు మాధవరం, వైద్యశాలలను మలేరియా అధికారిని మనోరమ తనిఖీ చేసినారు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, ఇండ్ల సుబ్బ రాయుడు, సిద్ధవటం, వారి ఆధ్వర్యంలో ఫైలేరియా, బోదకాలు వ్యాధి పేషంట్స్ వ్యక్తిల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ముఖ్యంగా ఫైలేరియా పేషంట్స్ పరిశీలనలో భాగంగా, ప్రాదమిక అరోగ్య కేంద్రం ఒంటిమిట్ట లో, 25 మంది, ప్రాదమిక అరోగ్య కేంద్రం మాధవరం లో 8 మంది, అలాగె అట్లూర్ ప్రాదమిక అరోగ్య కేంద్రం పరిధిలో 3 ముగ్గురు ఈ వ్యాధితో బాధపడుతున్న వున్నారు, మొత్తం సిద్ధవటం సబ్ యూనిట్ పరిధిలో 38 మంది వున్నారు, ఈరోజు జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలో 38 మందికి ఫైలేరియా ఎం ఎన్ డి కిట్స్ ను పంపిణీ చేశారు, మేడం గారు మాటలతో ఫైలేరియా వ్యాధి ఒక క్యూలెక్స పరాన్న జీవులు వలన కలిగే వ్యాధి, ఈ వ్యాధి వలన ముఖ్యంగా" కాళ్ళకు వాపు "వస్తుంది, కనుక 1) కాళ్ళు శుభ్రంగా ఉంచుకోవాలి, లెకుంటే కళ్ళకు ఇన్ఫెక్షన్ వస్తుంది,2) గోరువెచ్చని నీటిలో లో 2 లేదా 3 సార్లు కడగండి, 3) మెత్తటీ గుడ్డతో తుడవాలి, లేదంటే ఫంగల్ ఇన్ఫెక్షన్ వస్తుంది, 4)ఎండ నుంచి పగుళ్ల రాకుండా కొబ్బేర నూనెతో లేదా డాక్టర్ అడ్వసీ ప్రకారం మాచ్చిర్ చేయాలి, అలాగె దోమల ద్వారా వ్యాపించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి అందరూ జాగ్రత్తలు తీసుకోవాలి, అలాగె ఈరోజు ఒంటిమిట్ట గ్రామము నందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమము ను జిల్లా మలేరియా అధికారి శ్రీమతి మనోరమ మేడం గారు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే నారు, ఈ కార్యక్రమములో పలుగొన్న వారు, మనోరమ జిల్లా మలేరియా అధికారి, మరియు డాక్టర్ హేమలత మెడికల్ ఆఫీసర్, డాక్టర్ శివకుమార్ , సుబ్బరాయుడు, సబ్ యూనిట్ ఆఫీసర్, నాగరాజ రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్ వైజర్ స్టాఫ్ మహబూబ్ భాష, డి రమణయ్య, జ్యోతి కళ, పి విజయలక్ష్మి, పి ఉమాదేవి, సి నాగబుషనమ్మ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

## సర్వేంద్రియానం నయనం ప్రధానం: విటమిన్ ఏ ను ఆహారంలో చేర్చి కంటి చూపును కాపాడుకోవాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు





సర్వేంద్రియానం నయనం ప్రధానమని విద్యార్థులు తప్పనిసరిగా విటమిన్ ఏ ను వారి ఆహారంలో చేర్చి కంటి చూపు కాపాడుకోవాలని వైద్యాధికారులు తెలిపారు. శుక్రవారం జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైవిఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ నందు విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి చూపు కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు. కంటి చూపు విటమిన్ ఏ ద్వారా సంరక్షించుకోవచ్చని, విటమిన్ ఏ అధికంగా గుడ్లు, కూరగాయలు, బొప్పాయి, క్యారెట్, చేపలు, ఆకుకూరల ద్వారా లభిస్తుందని వివరించారు. కావున వీటిని ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కంటి చూపు ను సంరక్షించుకోవాలని, కంటి చూపు బాగుంటేనే వృద్ధిలోకి రావచ్చని వివరించారు. ప్రతి ఒక్కరూ విటమిన్ ఎ కలిగిన ఆహార పదార్థాలను ప్రతి రోజు తీసుకోవడంతో పాటు టివి స్మార్ట్ ఫోన్ చూడటం తగ్గించాలని వివరించారు. కంటి చూపు సమస్య ప్రస్తుతం చిన్నపిల్లలకు కూడా వస్తోందని, ప్రొద్దుటూరు, చాపాడు, రాజుపాలెం మండలాలలో తాము చాలా వరకు చిన్న పిల్లల్లో దృష్టి లోప సమస్యలు గుర్తించామని, దృష్టి లోపం వున్న చిన్నారులు తప్పనిసరిగా కంటి అద్దాలు వాడాలని, లేని పక్షంలో సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం లో వారంలో 5 రోజుల పాటు కోడిగుడ్డు అందించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం త్వరలోనే ఆప్తాల్మిక్ ఆఫీసర్ల నియామకం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శివప్రసాద్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ కె.జె. రఘురామిరెడ్డి, ప్రొద్దుటూరు అర్బన్ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వైవిఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువైద్య విద్యార్థుల సమ్మెలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మండలంలోని గోపవరం పశు వైద్య కాలేజీలో విద్యార్థులు చేస్తున్న సమ్మెకు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాలుగా వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ప్రొద్దుటూరు లోని పశువైద్య విద్యార్థులు చేస్తున్న నిరవధిక సమ్మెకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీలు గా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నమని తెలియజేశారు. పశువైద్య విద్యార్థులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని అలాగని ప్రభుత్వం పరిష్కరించలేని సమస్య కాదని అన్నారు. 2013 లో అయితే 7000 వేల రూపాయలు స్టైఫండ్ ఇస్తున్నారో గడిచిన పన్నెండు సంవత్సరాలుగా వారికి ఏ మాత్రం పెంచకుండా ఇప్పటికీ అదే రీతిలో ఇవ్వడం ఏంటి అని అన్నారు. వెటర్నరీ డాక్టర్లు గా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వానికి సంభందించిన పశువులకు వైద్యసేవలు అందిస్తున్నారని పౌల్ట్రీ,అగ్రికల్చర్ అనుసంధానంగా పశు వైద్య విద్యార్థులు తమ సేవలో అందిస్తూ వస్తున్నారన్నారు. ఏదైతే వారు కోరుతున్నటు వంటి డిమాండ్ ఎంబిబిఎస్ విద్యార్థులకు సరిపాటిగా 26 వేల స్టైఫండ్ డిమాండ్ న్యాయమైందన్నారు.గత పన్నెండు రోజులుగా పశువైద్య విద్యార్థులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారి కోరికను పరిష్కరించక పోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పశువైద్య విద్యార్థుల ఏదైతే 26 వేల రూపాయలు స్టాఫ్ అండ్ అడుగుతున్నారు వారి సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు. లేనిపక్షంలో వారి తరఫున భవిష్యత్తు కార్య చరణ రూపొందించి డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ సంఘాలుగా మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతా మన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మీరే కుమార్ విశ్వనాథ్ పట్టణ నాయ కులు జగదీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట- ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం

### - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఆ పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం తారు రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లేందుకు తారురోడ్డు నిర్మాణం కోసం ఈప్ గ్రాంట్ కింద రూ.కోటి 19 లక్షల మేర నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. వేగవంతంగా పనులను పూర్తి చేసి, దేవస్థానానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డీఇ సుధాకర్ రెడ్డి, ఏఇ శ్రీనివాసులు, ఆలయ ఇఓ విశ్వనాథరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, వెంకట్రామిరెడ్డి, జగన్నాథరెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, రజనీకాంత్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వేమాకుమార్, మడక శ్రీను, షరీఫ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు, సుష్మా, అర్చకులు హరిప్రవీణ్, శేషగిరిరావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో భాగంగా కుంకుమార్చన, హోమాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృత నగర్ లో వున్న మహా మహిమాన్విత శక్తి స్వరూపిని పెద్దమ్మ తల్లి జన్మదిన వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మూలవిరాట్టుకు ప్రత్యేక పుష్పాలంకరణ, పూజలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన బాలమునిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య పరీక్షలు.

### పౌష్టికాహారం అందజేసిన లేపాక్షి ఆలయ చైర్మన్.



ప్రజా భూమి, లేపాక్షి: మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకట చిరంజీవి గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. క్రమం తప్పక అవసరమైన వ్యాక్సిన్లను ప్రభుత్వ ఆసుపత్రిలో వేయించుకోవాలని సూచించారు. ప్రసవాలను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలన్నారు. తల్లి, బిడ్డలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో సుబ్రహ్మణ్యం, సిహెచ్ఓ సీతాలక్ష్మి, పీహెచ్ ఎన్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి చక్రస్నానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో వెలసిన సుప్రసిద్ధ పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రాకారోత్సవం నిర్వహించారు. మూలవిరాట్ ను వివిధ రకాల పుష్పాలు, అలంకరణ సామాగ్రితో అలంకరించారు. అలాగే శ్రీదేవి, భూదేవి సమేత వెంకటరమణ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి దేవాలయ ఆవరణలో వేదపండితుల మంత్రోచ్చారణ చక్రస్నానం నిర్వహించారు. దేవాలయంలో మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### -ఆన్ లైన్ లో ఉత్పత్తుల క్రయ విక్రయాలకు అవకాశం

### -వీడియో కాన్ఫరెన్స్ లో మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ భరత్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల గ్రూప్ లీడర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెప్మా ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, వినియోగం తదితర అంశాలపై వివరించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల రుణాలు, స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్, టిడ్కో కాలనీ, ఎలక్ట్రికల్ వాహనాలు, తృప్తి క్యాంటీన్లు వంటి తదితర కార్యక్రమాలపై మహిళలకు అవగాహన కల్పించారు. నిర్వహించారు. మార్చి 8వ తేదీన జరిగే మహిళా దినోత్సవ సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించుటకు మహిళలు తయారు చేసిన వస్తువులను/ఉత్పత్తులను ఆన్ లైన్ ద్వారా క్రయవిక్రయాలు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు అన్ని విధాలా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తేజ్ భరత్ వివరించారు. ఈ కార్యక్రమం లో డి.యం.సి. ఎల్.గంగులయ్య, డి.ఈ.ఓ. ఇబ్రహీం ఖాన్, సి.ఓ.లు తౌసిఫ్, నాగేశ్వరి, పరంజ్యోతి, గంగరత్న, వరలక్ష్మి లు, తెలుగుతల్లి పట్టణ సమాఖ్య కార్యదర్శి సరస్వతి, కోశాధికారి సుజాత, భరతమాత అధ్యక్షురాలు నలినాక్షి, టి.ఎల్.ఎఫ్. ఆర్.పి.నవ్య, పట్టణ సమాఖ్య ఈ.సి.సభ్యులు పాల్గొన్నారు.

## వీర సైనికులకు ఘన నివాళి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పుల్వామా దాడిలో వీరమరణం సైనికులకు బిట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, గత 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడిలో 40 మంది సి ఆర్ ఎఫ్ జవాన్లు వీర మరణం పొందారన్నారు. ఈ ఘోరమైన దాడి దేశాన్ని కదిలించిందని, మన సైనికులు తమ ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారని, వారి ధైర్యం, త్యాగాన్ని ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. ఈ సందర్భంలో విద్యార్థులు,అధ్యాపకులు వీర సైనికుల ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు సైనికుల సేవలను, త్యాగాన్ని కొనియాడారు. కళాశాల వివిధ విభాగాల అధిపతులు మాట్లాడుతూ, పుల్వామా దాడి ఘటన చాలా దురదృష్టకరమని, మన సైనికులు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ దేశాన్ని రక్షిస్తున్నారని చెప్పారు. అటువంటి వీరుల త్యాగం వృథా కానివ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని, సైనికుల త్యాగాన్ని గౌరవిస్తూ వారిపట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోధన, బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్పై కార్యదర్శులకు అవగాహన.

ప్రజా భూమి ,లేపాక్షి:



మండల పరిధిలో ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర ,స్వచ్ఛ దివస్ పై ఎంపీడీవో నరసింహమూర్తి, ఈవోఆర్ డి ఆనంద్ కుమార్లు కార్యదర్శులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ శనివారం చెత్తతో సంపద కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తడి చెత్త ,పొడి చెత్తను క్లాప్ మిత్రలకు అందజేయాలన్నారు. చెత్తను గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ వేయరాదని ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ఆరోగ్య సంరక్షణ: ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకుంది.

### రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

### - రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది పిల్లలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని వెల్లడి

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉంటున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి ఒక్క పిల్లల ఆరోగ్య సంరక్షణ బాధ్యత ఇప్పటికే ప్రభుత్వం తీసుకుందని, దానిని కొనసాగిస్తామని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గార్లదిన్నె మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన "పాఠశాల విద్యార్థుల ఉచిత కంటి అద్దాల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక కార్యక్రమాన్ని తీసుకు వచ్చారన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా, రిఫ్రాక్టివ్ ఎర్రర్స్ ఏమైనా ఉన్నాయా, వాటిని గుర్తించి చిన్నవి అయితే కంటి అద్దాలు అందించడం, తీవ్రమైనవి ఉంటే వాటికి సర్జరీ చేసి బాగు చేయడం చేస్తున్నారన్నారు. తద్వారా పిల్లలకు చదువుకునేందుకు, ఆటల్లో పాలుపంచుకునేందుకు అవకాశం ఉంటుందని, వాళ్లని వాళ్లు నిర్మించుకునేందుకు, భవిష్యత్తులో ఏం కావాలని అనుకుంటున్నారో ఆ దిశగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉంటున్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 90 వేల మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలోని గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను కూడా మోడల్ కళాశాల విద్యార్థి అని, పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి మదనపల్లిలో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ లో మూడేళ్లు హాస్టల్ లో ఉంటూ చదువుకున్నానన్నారు.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థుల ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 19 లక్షల 60 వేల మంది విద్యార్థులకు ప్రిలిమినరి స్క్రీనింగ్ చేసి, ఆ స్క్రీనింగ్ లో ఎవరికైతే కంటి సమస్యలు ఉంటాయో ఆ సమస్యలను సరి చేసుకునే విధంగా కంటి అద్దాలు వేసుకునే అవసరం ఉందన్నారు. కంటి అద్దాలను ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రిలిమినరి ఎగ్జామినేషన్లో దాదాపు 90 వేల మందికి కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్టులు సూచించారని, వారి సూచనల ప్రకారం ప్రభుత్వం నుంచి ఈ కార్యక్రమంతో చదువులో చాలా పెద్ద మార్పు వస్తుందన్నారు. మొహమాటంతో చాలామంది కళ్ళజోళ్ళు వేసుకునేందుకు ఆలోచన చేస్తారని, అలాంటి ఆలోచన చేయరాదని, ఇది మన ఆరోగ్యానికి, భవిష్యత్తుకు సంబంధించిన విషయమని, డాక్టర్ లు చెప్పిన విధంగా మొహమాటం లేకుండా కళ్ళజోళ్ళు ధరించాలని, ఏదైనా సమస్య వస్తే ఆ సమస్యను సరి చేసుకునే మార్గాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మనం ఉపయోగించు కోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు కళ్లజోళ్ళు తప్పనిసరిగా ఉపయోగించుకునేలా చూడాలని, వాటి వాడకం గురించి తెలియజేయాలన్నారు. ఈ విషయమై టీచర్లకు ఓరియంటేషన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోసింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు ప్రసంగించారు.

## అంధత్వ నివారణకు సమిష్టిగా కృషి చేద్దాం

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రంలో అంధత్వ నివారణకు సమిష్టిగా కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో జాతీయ అందత్వ, దృష్టిలోపం నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఫ్తాలిక్ అసిస్టెంట్ గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు కండి అద్దాలను ప్రభుత్వం నుండి ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. మనిషికి కంటిచూపు ఎంతో ముఖ్యమని, కంటి చూపు లేకపోతే చూడడం, రాయడం వంటివి ఉండవని, దీని దృష్టిలో ఉంచుకొని వైద్యుల సూచన మేరకు కంటిచూపుపై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, పరికరాలను ఉచితంగా అందజేయడం జరుగుతోందని, ఆయా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం, ఫిజికల్ డైరెక్టర్ లోక్ నాథ్, ఏఎన్ఎం పద్మలీల తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజాయితీ, నిరాడంబరం దామోదరం సంజీవయ్య సొంతం:అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### - అర్బన్ కార్యాలయంలో ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

ప్రజాభూమి, అనంతపురము



విలువలతో కూడిన రాజకీయాలకు, నిజాయితీకి, నిరాడంబత్వానికి దామోదరం సంజీవయ్య నిలువెత్తు రూపమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్లాఘించారు. ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఎంఎల్ఏ నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశ పెట్టింది దామోదరం సంజీవయ్యేనన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలో స్థాపించారన్నారు. ఆయన నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాంజనేయులు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టీడీపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, డాక్టర్ హరి, రామకృష్ణ, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు దామోదర సంజీవయ్య

### -ఘనంగా నివాళులర్పించిన విశ్రాంత ఉద్యోగులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన ప్రజానాయకుడు దామోదర సంజీవయ్య అంటూ వక్తలు కొనియాడారు. శుక్రవారం విశ్రాంతి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో దామోదర్ సంజీవయ్య 14వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో దామోదర్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, సాధారణ ప్రజానీకం కోసం నిరంతరం కృషి చేసిన మహానాయకుడు దామోదరం సంజీవయ్య అన్నారు. సంజీవయ్య ఆశయ సాధన కోసం అందరూ ఐక్యంగా కృషి చేద్దామని సూచించారు. భారతదేశంలో దళిత తొలి ముఖ్యమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య ఒక ప్రత్యేక స్థానాన్ని పొందారన్నారు. మహోన్నత నాయకుడిగా చరిత్రలు ప్రసిద్ధికెక్కారని, ఆయన సమర్థవంతమైన నాయకత్వంతో సామాజిక న్యాయం కోసం పడిన శ్రమ, తాపాత్రయం కొనియాడదగినదిగా పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం విశేషంగా కృషి చేసి సేవలందించారన్నారు. అంతేకాక 11 జనవరి 1960 నుండి 12 మార్చి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి, 24 జనవరి 1964 నుండి 24 జనవరి 1966 వరకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా పనిచేశారని, 1964 నుంచి 1972 వరకు పార్లమెంటు సభ్యుడిగా, రాజ్యసభ పదవిలో ఉన్నారని పేర్కొన్నారు. అదే విధంగా 1956 నుంచి 1961 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మూడవ అధ్యక్షుడిగా పనిచేశారని, 1950 నుండి 1952 వరకు తాత్కాలిక పార్లమెంటు సభ్యుడిగా పనిచేశారని, ,ఇలా అనేక పదవులు చేపట్టి మంచి కీర్తిని ప్రతిష్టలను పొందారని, నిజాయితీగా నీతిగా పనిచేశారని తెలిపారు. నిజాయితీకి మారు పేరు సంజీవయ్య అని, అలాంటి మహనీయుడు జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కటిక జయరాం , హిందూపురం విశ్రాంతి ఉద్యోగుల సంఘ నాయకులు, విశ్రాంతి ఉపాధ్యాయులు ఓబులేసు , శ్రీనివాసులు , నారాయణ , కే.రామకృష్ణ , నందకుమార్ , విశ్రాంతి పి.డి.జయకుమార్, విశ్రాంతి డిప్యూటీ తహ సిల్దార్ శివన్న, విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగి శివప్ప , విశ్రాంతి ఉపాధ్యాయులు నిత్యానాథ్ , మునిరంగుడు, బైలప్ప, యుటియుసి నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు సాంబశివారెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, రాప్తాడు :



వైకాపా నేత ఆలూరి సాంబశివరెడ్డి జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని స్థానిక విన్సెంట్ డి పాల్ పాఠశాలలో గురువారం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని సాటి మనుషులకు సహాయ సహకారాలు అందించే అలవాటు విద్యార్థి దశ నుంచి అల వర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయించి జన్మ దినం జరుపుకుం టున్న ఆలూరు సాంబశివరెడ్డి ఉన్నత స్థానాలకు చేరాలని ఆశించామని తెలిపారు ఈ కార్యక్రమంలో రవికుమార్ నాయక్ ,వరికూటి కాటమయ్య ,నాగేంద్ర భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు .

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677